# योग्यता

अन्तरराष्ट्रीय त्रैमासिक शोध पत्रिका


आज़ादी का अमृत महोत्सव

आजादी का अमृत महोत्सव के सु अवसर पर
केन्दीय हिन्दी संस्थान, आगरा, के व्दारा प्रायोजित

**TWO DAY NATIONAL SEMINAR PROCEEDINGS**

# आन्ध्र के क्षेत्र में हिन्दी साहित्य के विविध आयाम और सामाजिक - दर्शन

# DIMENSIONS OF HINDI LITERATURE IN ANDHRA PRADESH AND SOCIAL PHILOSOPHY (DHLAPSP-2023)


कार्यकारी संपादक :
डॉ. हरि राम प्रसाद पसुपुलेटी



Volume : 1 Edition : Oct. - Dec. 2023 ISSN : 2348 - 4225


- Social Sciences
- Humanities
- Commerce & Management
- Language and Literature
- Law
- Art
- Development Studies


Yogyatha
International Referred Research Journal



Editor : Dr. D. Satya Latha

# अनुक्रम


| क्रम सं | विषय | नाम |
|---|---|---|
| 28. | आलूरी बैरागी की कविताओं में व्यक्ति और समाज | - वी रेवती , ए विजयश्री |
| 29. | विश्व और भारतीय संस्कृति का आयाम | - डॉ वाई वेंकट लक्ष्मी |
| 30. | आंध्र के श्रेष्ट हिन्दी साहित्यकार | - डॉ वी सरोजिनी |
| 31. | काव्य और दर्शन | - जी मोहन राव |
| 32. | डॉ जी वी रत्नाकर की रचनाओं में सामाजिक सारोकार | - उमा देवी |
| 33. | डॉ हरी रामप्रसाद पसुपुलेटी – व्यक्ति और साहित्य | - पी उषा लावण्या |
| 34. | साहित्य का दार्शनिक चेतना | - षेक रहीमा |
| 35. | बैरागी के कविताओं में व्यक्ति और समाज | - मागापु लता |
| 36. | मिट्टी की पाटी काव्य संग्रह में दलित चेतना | - उषा यादव |
| 37. | हिन्दी पत्रकारिता के क्षेत्र मे आन्ध्रों का योगदान | - पांस अक्तर |
| 38. | నేనొక ఆడపిల్లను... | – కందుల ఆంజనేయులు |
| 39. | ఆధునిక భారతీయులు ఆశిస్తున్న తత్త్వశాస్త్రం | – డా॥ టి.ఆశీర్వాదం |
| 40. | అంబేద్కర్ తాత్త్వికమూలం-సమసామాజిక వ్యవస్థ | – డా॥ కె.ప్రేమ కుమారి |
| 41. | Employee Engagement in A.P. State Road Transport Corp. | - Dr. K.Lakshman Rao<br>- Dr. K.Nageswara Rao |
| 42. | Ruskin Bond's novels feature existentialist themes | - B.N.Pratyusha |
| 43. | Social Values in RK Narayan's Novels | - Dr. P.Samajoutha |

డా,,టి.ఆశీర్వాదం

ఆంధ్రోపన్యాసకులు

పిఠాపురం రాజా ప్రభుత్వ అటానమస్ కళాశాల,కాకినాడ.

# ఆధునిక భారతీయులు ఆశిస్తున్న తత్త్వశాస్త్రం

భూమిమీద మొలకెత్తిన సమస్యలకు స్వర్గాల నుండి జవాబులు తీసు కొనిరావడం, భౌతిక సమస్యలకు అధిభౌతిక జవాబులు కురిపించడం అస్తిత్వ సమస్యలకు ఆధ్యాత్మిక జవాబులివ్వడాన్ని వాస్తవ పరిస్థితులు సవాలు చేస్తున్నాయి. వాస్తవాన్ని ముట్టకుండా, పరిశీలన చేయకుండానే ఊహాగానాల పైన ఆధారపడి అవాస్తవమైన జవాబులనిచ్చేతత్త్వశాస్త్రజ్ఞ లకు వారి భావాలు మార్చుకోవాలని,లేక పునర్విమర్శించుకోవాలని, ఈ కాలపు మానవ సమస్యలు ఆక్రోశిస్తున్నాయి.

## 1.వాస్తవాలను ప్రతిబింబించే తత్త్వశాస్త్రం

ఇది విజ్ఞాన శాస్త్రీయ యుగం. మనం సాంకేతిక ప్రభావితమైన సమాజంలో జీవిస్తున్నాం. సంప్రదాయాల చాటున దాగుకొని వున్న దుష్ట ధోరణులను బయట పెట్టడానికి తోడ్పడుతున్న మహా విలువగల సాధనాలలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక జ్ఞానం ముఖ్యమైనవి. విశ్వాసానికి, విజ్ఞానానికి, సంప్రదాయాలకు, సైన్సుకు, తిరోగమనానికి పురోగమనానికి, గతానికి భవిష్యత్తుకు, స్వార్థ విలువలకు సాంఘిక విలువలకు, ప్రాచీన సమాజానికి నవసమాజానికి, వర్గ అభిరుచులకు విశ్వ ప్రగతికి మధ్య రగులుకున్న సంఘర్షణకు రాపిడి ఎక్కువైన రోజులివి. ఈ వాస్తవానికి తగిన, అవసరమైన, సందర్భానుసార మైన మార్గాన్ని నిర్దేశించడానికి బదులు అధిక సంఖ్యాకులైన మన తాత్త్విక పండితులు మనకు కనిపించని, మన గ్రహింపుకు అతీతమైన జవాబులు ఇస్తున్నారు. ఈ ధోరణి వలన ఈ యుగానికి తీరని అన్యాయం జరుగుతుంది.

ఈనాడు తలెత్తుకున్న పరిణామాలను ఎదుర్కొనడానికి రచయితలు, కవులు, గాయకులు, పలురకాల కళాకారులు, సాంఘిక క్రియోన్ముఖులు వారి వారి పరిధిలో కృషిచేస్తున్నారు. సమస్య పరిష్కారానికి తగిన,

అను గతమైన నడిపింపు సూత్రాలనిస్తున్నారు. మనతత్త్వశాస్త్రజ్ఞులైతే అన్ని జబ్బులకొక టే మందు అన్నట్లు ఈనాటి సమస్యలన్నింటికి పరిష్కారం ఏనాడో రాయబడిన మతగ్రంథాల్లో వుందనడం అతిసామాన్యమైన ధోరణిగా మిగిలిపోయింది.ఏనాడోరాసినవేదాల్లోనే,బైబిల్లోనే,ఖొరానులోనే,ఈనాటిసమస్యలన్నింటికికావలసిన జవాబులున్నాయని బజాయించడం మామూలైపోయింది. పైగా, ఇప్పుడెదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా ఎప్పుడో, భవిష్యత్తులో, చచ్చిన తరువాత స్వర్గం వస్తుందని, అది సమస్యలు లేని జీవిత మని చెబుతూ ఈనాటి సమస్యలను దాటవేసే తత్త్వ శాస్త్రజ్ఞులకు ఈ రోజుల్లో పుష్టిగా పోషణ దొరుకుతుంది. ఇలాంటి బాధ్యతారహితమైన తత్వశాస్త్రాలే తత్వశాస్త్రపు ఉపయోగతను శంకింపజేసే సాధనాలు.

## 2.సాంస్కృతిక బహుళత్వాన్ని మన్నించే తత్త్వశాస్త్రం

సాధారణంగా భారతీయ తాత్త్విక సంప్రదాయం వేదాలనుండి ప్రారంభమైనదనడం సంప్రదాయమైపోయింది. వాస్తవానికి భారతీయ ఆలోచనా సంస్కృతులు వేదాలనుండి గాని, ఆర్యుల రాకతోగాని ప్రారంభమవ్వలేదు. ఆర్యులు ఇండియాకు రాక పూర్వం, వేదాలు రాయబడకపూర్వం ఇండియా లేకపోలేదు. సింధూలోయ, హరప్పా, మొహంజోదారోలలో బయలుపడిన విశేష వస్తు సామాగ్రి వేదాలకు పూర్వముండిన భారతీయ ఆలోచనా సంప్రదాయాలకు ప్రాప్తి స్థానమనవచ్చు. అంతేగాక సగం వాఙ్మయమంతా వేదకాలానికి పూర్వముండిన భారతీయ ఆలోచనా సంప్రదాయమే గదా. ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని ప్రస్తావించడం అవసరం. భారతీయ తత్త్వశాస్త్రమనేది భారతదేశంలోని అన్ని వర్గాలనుండి జనించలేదు. ఆనాడు ఆధిపత్యంలోను, అధికారంలోను, అంతస్థులోను వున్న ఒక ప్రత్యేకమైన వర్గం మాత్రమే దానిని రూపొందించింది. ఆ ఆలోచన ఆ వర్గం ఆధిక్యతకు తోడ్పడేదిగా మాత్రమే రూపొందించారు. దీనిసే సాంఘిక శాస్త్రంలో ఉన్నత వర్గాల (elitism) ఆలోచన అంటారు. భారతీయ ఆలోచనగా చెలామణి అవుతున్న బ్రాహ్మణ తత్త్వశాస్త్రంలో సంప్రదాయకంగా శూద్రులు పంచమ లనే వారికి ప్రాధాన్యత దొరకలేదు. అక్కడక్కడ మినహాయింపు లున్నావన్నా సంగతి మనం కాదనలేం. ఈనాటి గిరిజనులు, నిమ్న జాతులు పంచములనబడేవారి ఆలోచనకు, అవగాహనకు ఈ భారతీయ ఆలోచనలో స్థానంలేదు. అనగా, అధికసంఖ్యాకులైన భారతీయుల ఆలోచనకు, భారతీయ తత్త్వశాస్త్రంలో స్థానంలేదు, ఒకవిధంగా భారతీయ తత్త్వశాస్త్రాన్ని ఆర్యుల తత్త్వశాస్త్రమనడం ఉచితం, ధర్మంగూడాను. అందువలననే, ఒకానొకప్పుడు భారతీయ ఆలోచనను ఆర్య ధర్మమన్నారు. మొత్తానికి ఈ ఆలోచనవలన మన సమాజంలోని మానవ సంబంధాలు మానవ విహీనస్థాయికి దించివేయబడినై. హెచ్చుతగ్గులతో, విభిన్న విలువలతో, వృత్తులతో మన సమాజం చీల్చబడటానికి ఈ ఆర్యుల తత్త్వశాస్త్రం మూలమనవచ్చు. ఇప్పుడు మన సమాజం ఈ అవలక్షణాలనుండి విమోచించబడి అసలైన భారతీయ సమాజంగా రూపొందాలంటె, అధికసంఖ్యాకులైన ఆర్యే తర, నిమ్న జాతుల

ఆలోచనలోని మానవతాధోరణులను, బ్రాహ్మణ తత్త్వ శాస్త్రంలోని మానవతా ధోరణులను మేళవించి, ఒక భారతీయ తత్త్వశాస్త్రాన్ని రూపొందించడం అత్యావసరం. జానపద కథలు, కీర్తనలు, సంప్రదాయాలద్వారా, వారి ఆలోచనకు సంబంధించి మనకు లభ్యమయ్యే వాఙ్మయంద్వారా ఒక దర్శనరూపంలో నిర్మించవలసిన సమయం వచ్చింది. అప్పుడే భారతీయులందరు గర్వించగల అసలు శిసలైన, సమగ్ర, భారతీయ తత్త్వశాస్త్రం రూపొందుతుంది. దానికే పిలుపునిస్తుంది ఆధునిక భారతీయ సమాజం.

## 3 మార్పుకు చోటునిచ్చే తత్త్వశాస్త్రం

ప్రకృతికి మనిషికి మధ్యనుండే సంబంధాలలో మార్పులు జరిగే కొలది, మానవ సంబంధాలలోను, విలువలను గురించిన మానవుల భావాల లోను మార్పులు జరుగుతూవుంటాయి. ఐతే ఈ మార్పులకు పునాదులు వేసేది చాల వరకు తత్త్వశాస్త్రజ్ఞులే అనవచ్చు. పరిస్థితుల కనుగుణమైన మార్పు లను వ్యతిరేకించే ఏ తత్త్వశాస్త్రజ్ఞుడైనా, తత్త్వశాస్త్ర ఉపాధ్యాయుడైనా తాత్త్విక పండితుడైనా, తత్త్వశాస్త్రి అనబడే యోగ్యతను కోల్పోతాడు. అలాంటి వారిని తత్త్వశాస్త్రజ్ఞులు జాబితాలో చేర్చడం చాల పొరబాటు. అలాంటి వారిలో, తాత్త్విక జిజ్ఞానకు. మానవ కళ్యాణానికి వేరుగా తమ స్వార్థ అభిరుచులున్నవని బాహాటముగా తెలుస్తుంది ఈ స్వార్థ అభిరుచులను నెర నేర్చుకోడానికి తత్త్వశాస్త్రి అనే ముసుగు వేసికొంటారు. నిరూపించలేక పోయినా తమ స్వార్థానికి పనికివచ్చే మత భావాలకు తాత్త్విక రంగుపూసి సమాజాన్ని విభజించి పాలించే అవకాశం ఇక్కడ ఎంతైనావుంది. సమాజంలో పెద్ద మనుషులుగా, జ్ఞానులుగా, ఆదర్శపురుషులుగా చెలామణి అవడానికి ఈ మత పరదా చాల సరదాగా పనిచేస్తుంది. సమాజాన్ని వెనక్కు పయనింపజేసే నానారకాల ఆలోచనా ధోరణులను ఈ ముసుగులో నుండి ఉత్పత్తి చేస్తుంటారు. ప్రజలు. ఈలాంటి నకిలి తత్త్వశాస్త్రజ్ఞులను పసిగట్టి మానవ వ్యతిరేక, వర్గాభిమాన, కుల దురహంకార,  జాత్యంహంకార భావాలను అమల్లో పెట్ట ప్రయత్నిస్తారు. తుదకు ఈధోరణులు సమాజంలో విచ్ఛిన్నకర కార్యాలకు, విభజనలకు, మారణకాండకు దారితీస్తాయి. ఐతే, సామాన్య మానవునికి ఈ నాటకాలకు వెనక నున్న సూత్రధారులెవరో తెలియకపోయినా అందులో పాత్రధారుడుగా మాత్రం మహా ఉద్వేగంతో బలియైపోతుంటాడు. అందువలన తత్త్వశాస్త్రాన్ని చదివే వారుగాని, వినేవారుగాని, ఎవరు యదార్థమైన(authentic)త తత్త్వ శాస్త్రజ్ఞులో ఎవరు నకిలీ (counterfeit) తత్త్వశాస్త్రజ్ఞులో అనే విషయాన్ని కొంత పరిశీలన చేయడం ఎంతో అవసరం. సమకాలీన భారతదేశ సమస్యలు, పరిణామాలు, ఆశలు, ప్రగాఢమైన వాంఛలు. శక్తిసామర్థ్యాల దృష్ట్యా, దేశంలోని ప్రజలందరి ప్రగతికొరకు తోడ్పడే తత్త్వశాస్త్రాలను రాయాలని, దేశం ఎదురుచూస్తుంది. సు సంగతమైన విలువలకు, మానవత్వాన్ని అణచివేయని సంస్కృతికి స్వార్థంకొరకు దేశాన్ని ముక్కలు చెక్కలు చేయని జాతీయతకు, దేశ ప్రజలందరికి గర్వకారణం కాదగిన భవిష్యత్తుకు పునాదులు వేయగల తత్త్వశాస్త్రాలను వాడుక భాషలో రూపొందించమని నేటి భారతీయ పరిస్థితులు భారతీయ తత్త్వశాస్త్రజ్ఞులను సవాలు చేస్తున్నాయి.